ప్రజాశక్తి
గురువారం 27 జులై 2023
5
కర్నూలు

సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

విస్తారంగా వర్షాలు...

-నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు
-విత్తనం వేసిన పంటలకు భారీగా నష్టం అంటున్న రైతాంగం
-వాగులను తలపిస్తున్న రహదారులు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లా వ్యాప్తంగా 26 మండలాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత వారం నుండి రోజు ముసురు వాన కురిసింది. నైరుతి రుతుపవనాలు, మరోపక్క అల్పపీడన ప్రభావంతో బుధవారం కుండపోత వానకురిసింది. ఈవర్షం ఇప్పటికే విత్తనం వేసినపంటలకు, మొలకలకు తెగుళ్ళ, భూమినీటి శాతం పెరిగి గిడసభారే పరిస్థితి ఏర్పడింది. దీంతో పంట నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం విత్తన సాగు ఆలస్యంగా జరగడం వల్ల సాగు కూడా నామమాత్రంగానే నమోదు అయింది. ఈనెల 15 తరువాత సాగు ఎక్కువగా అయింది. సాగు మొదలు విస్తారంగా వర్షాలు కురవడం వల్ల పంటలకు నష్టం జరుగుతుందని రైతులు అంటున్నారు. జూన్ నెలలో కురువాల్సిన వర్షం కంటే 40 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడం ,అదేవిధంగా ఈనెలలో సాధారణ వర్షపాతం 90.7 మిల్లీమీటర్లకు గాను 104.0 మిల్లి మీటర్లు వర్షపాతం నమోదు అయింది. దాదాపు 15శాతం అధిక వర్షపాతం నమోదయింది. ఇంకా నాలుగు రోజుల పాటు వర్షాలు ఉన్నాయని అధికారులు వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. గురువారం కూడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు. జిల్లాలో అత్యధికంగా కర్నూలు అర్బన్ లో 45.8 మిల్లీమీటర్లు, అత్యల్పంగా చిప్పగిరి లో 3.2 మిల్లి మీటర్లు నమోదు అయింది. కర్నూలు రూరల్ లో 42.8, కల్లూరు 35.6, హోళగుంద 6.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయినట్టు వాతావరణ అధికారులు వెల్లడించారు. నేడు మరింత వర్షాలు నమోదు అవుతాయని రైతులు, ఆందోళన చెందకుండా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అధికారులు తెలిపారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి, వాగులు పొంగిపొర్లాయి, చాలా గ్రామాల రహదారులు గుంతలు, వెళ్ళడానికి కూడా వీలులేని విధంగా మారింది.

గుంతలమయమైన రోడ్లు

అప్రమత్తంగా ఉండాలి

- కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయండి - కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాను రెడ్ అలెర్ట్‌గా ప్రకటించడంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు.బుధవారం వర్షాల నేపథ్యంలో ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో శిథిలమైన భవనాలు ఉన్న చోట ప్రజలను బయటకు తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీలైనంత వరకు ప్రజలు బయటికి రాకుండా ఇళ్లల్లోనే ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాలు, చెరువులు ఉన్న ప్రాంతాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వర్షపాతం నమోదు శాతం ఎక్కువైనా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తన దష్టికి తీసుకొని రావాలని కర్నూలు, పత్తికొండ ఆర్‌డిఒలను, ఆదోని సబ్ కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్,ఆర్‌డిఒ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 100 శాతం గ్రాస్ ఎన్రోల్‌మెంట్ రేషియో పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టెలికాన్ఫరెన్స్ నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూల్, పత్తికొండ ఆర్‌డిఒలు, సర్వ శిక్ష అభియాన్ పిఒ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేరాల్లో గణనీయమైన తగ్గుదల

- డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నేరాల్లో గణనీయమైన తగ్గుదల నమోదైందని డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం కర్నూలు ఎస్పీ కార్యాలయంలో రెండు జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిజిపి మాట్లాడారు. గత ఆరు నెలల నేర సమీక్ష చేశామని చెప్పారు. హత్యలు, హత్యాయత్నాలు వంటి శారీరక నేరాలు కర్నూలు జిల్లాలో 27 శాతం, నంద్యాల జిల్లాలో 25 శాతం తగ్గాయని చెప్పారు. మహిళలపై నేరాలు కర్నూలు జిల్లాలో 46 శాతం, నంద్యాల జిల్లాలో 65 శాతం తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక సర్వే చేపట్టి ప్రత్యేక శ్రద్ధ పెట్టామని తెలిపారు. కర్నూలు జిల్లాలో 39 శాతం, నంద్యాల జిల్లాలో 36 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. పోక్సో కేసులు కూడా 65 శాతం తగ్గాయని తెలిపారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలు, దిశ యాప్ బాగా వినియోగంలోకి తేవడం వల్ల నేరాలు తగ్గాయని చెప్పారు. కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్‌తో మంచి మార్పులు వచ్చాయన్నారు. రౌడీలపై గట్టి చర్యలు తీసుకున్నామని, పిడి యాక్ట్ పెడుతున్నామని అన్నారు. ప్రతి పోలీసు 10 కేసులు తీసుకుని ట్రయల్ చేస్తున్నారని, దీని ద్వారా నేరాలను మరింత తగ్గించవచ్చని తెలిపారు. ట్రయల్ కేసుల్లో 62 శాతం రికార్డ్ స్థాయిలో ఉన్నాయన్నారు. 100 మంది సూపర్ న్యూమరీ డీఎస్పీలను రెగ్యులర్ చేస్తున్నామని, దాంతో ఎస్ఐలకు సిఐ ప్రమోషన్లు ఇవ్వవచ్చని తెలిపారు. మిస్సింగ్ కేసులపై తప్పుడు ఆరోపణలు చేయకూడదని, మూడేళ్లలో 2700 కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు డిజిపి సమాధానం ఇచ్చారు. కర్నూలు ఎస్పీ జి.కృష్ణకాంత్, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

మిరప రైతును

ప్రభుత్వం ఆదుకోవాలి

- నాసిరకం విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలపై చర్యలకు ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి- వెల్దుర్తి

మిరపరైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె.ప్రభాకర్‌రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి , డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నగేష్ బుధవారం వెల్దుర్తి మండలం రామళ్లకోట, సరఫరాజపురం, కలుగొట్ల, బోయినపల్లి, నర్సాపురం తదితర గ్రామాల్లో మిరపపంటను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ వేల ఎకరాలలో రైతులు మిరప పంట వేసి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మిరప నర్సరీల నుండి ఒక్కో మొక్క రూ.70 పైసలు నుం రూ.80 పైసల చొప్పున ఎకరాకు 20 వేల మొక్కలు వేశారని, కూలీల ఖర్చులు, ఎరువులు, పురుగు మందల ఖర్చు మొత్తం కలిపి ఎకరాకు రూ.70వేలు నుండి రూ. 80 వేల వరకు ఖర్చు అయిందని రైతులు రైతు సంఘం నాయకుల దృష్టికి తెచ్చారన్నారు. నర్సరీలలో వాడిన మిరప విత్తనాలు నాసిరకమైన విత్తనాలు కావడంతో ఒక్కో రైతు భారీగా పెట్టుబడి పెట్టి నష్టపోయారన్నారు. ఈ రకంగా రైతుల అపార నష్టానికి నాసిరకం మిరప విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలే కారణమని, వ్యవసాయ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటలను పరిశీలించి రైతులకు నకిలీ, నాసిరకం విత్తనాలు ఇచ్చిన విత్తన కంపెనీలపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఒక్క రామళ్లకోటలోనే రెండు వేల ఎకరాలకు పైగా మిరప పంట వేసి రైతులు నష్టపోయారని, ఒక్క వెల్దుర్తి మండలంలోనే వేల ఎకరాలలో మిరప పంట వేసి నష్టపోయారన్నారు. ప్రభుత్వ బాధ్యతగా తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

మిరప పంటను పరిశీలిస్తున్న కె.ప్రభాకర్‌రెడ్డి, జి.రామకృష్ణ , రైతులు

ఆదోని ప్రాంత అభివృద్ధికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆదోని ఏరియా సర్వతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని ఏరియా డెవలప్‌మెంట్‌పై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ... ఆదోని డెవలప్‌మెంట్ అథారిటీ(ఆడా) స్వరూపాన్ని మార్చే విధంగా పెద్ద ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. పందికోన రిజర్వాయర్ ద్వారా కుడి, ఎడమ కాలువల కింద నిర్దేశించిన 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీటి సరఫరాకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. సి.బెళగల్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచి మైక్రో ఇరిగేషన్ ద్వారా సాగు నీరు, తాగునీటిని అందించడం, ఆస్పరి ప్రాంతంలోని 10 చెరువులకు హంద్రీ నీవా ద్వారా నీటిని అందించడం పై ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా రోడ్లతో ఉద్యోగ అవకాశాలు గల ప్రదేశాలు, అటు కర్ణాటక ఇటు ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్య ప్రదేశాలకు, విద్యా కేంద్రాలకు , పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం చేయగలిగితే ఈ ప్రదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. టెక్స్‌టైల్ పార్క్, బవనాసి వ్యవసాయ క్షేత్రంలో ఫాడర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌తో పాటు అమూల్ మోడల్‌లో టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అధ్యయనం చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఆదోని, దేవనకొండ ప్రాంతాల్లో ఆనియన్ స్టోరేజ్ గోడౌన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవనకొండ ప్రాంతంలో ఉల్లి స్టోరేజ్ గోడౌన్ ఏర్పాటుకు ఎకరా భూమిని గుర్తించాలని ఆదేశించారు. గోడౌన్ ఏర్పాటులో డిఆర్‌డిఎ పిడి తగిన సహకారం అందించాలని సూచించారు. జీవనోపాదుల కింద 11 వేల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి లైవ్లీ హుడ్ కమిటీ ఏర్పాటు చేసి, పురోగతిపై తరచూ సమీక్షించాలని ఆదోని సబ్ కలెక్టర్‌ను ఆదేశించారు. సోలార్ డ్రయ్యర్స్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, అందుకు అవసరమైన ఉల్లిని మన వద్దే పండించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీసం 10,000 ఎకరాల్లో ఉల్లిని పండించే విధంగా, అందులో పండించిన ఉల్లిని కచ్చితంగా మనమే కొంటామని, తగిన ధరను చెల్లిస్తామని రైతులకు తెలియచేయాలని సూచించారు. రామజల చెరువు సుందరీకరణ, గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామంలోని దామోదరం సంజీవయ్య ప్రాజెక్టు నందు బోటింగ్, రెస్టారెంట్ తదితర టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై ఎంఒయులను సిద్ధం చేయాలని టూరిజం అధికారులను ఆదేశించారు. ఆదోని ప్రాంతంలో ఉన్న వసతి గృహాల మరమ్మతులు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఆడా పరిధిలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలు ఎన్ని ఉన్నాయని వెరిఫై చేసి నివేదిక ఇవ్వాలన్నారు. డిఇఒను ఆదేశించారు. సిపిఒ అప్పలకొండ డిఆర్‌డిఎ పిడి నాగ శివ లీల , ఇరిగేషన్ ఎస్ఇ , ఆర్ అండ్ బి ఎస్ఇ తదితర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

రోగులకు స్వచ్ఛ సప్త వర్ణ దుప్పట్లు

- జిజి హెచ్ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు నూతన స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్లను ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెండ్లు జి.నరేంద్రనాథ్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో నూతన స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ లక్ష్యం - అందరికి ఆరోగ్యం స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్లు అన్ని విభాగాలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో నూతనంగా వచ్చిన దుప్పట్లను ప్రతి రోజు ప్రతి కలర్లను ఐడెంటిఫికేషన్ చేసి ప్రతి దినం ఒక కలర్ లాగా ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లు రోగులు వినియోగించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు. ఆసుపత్రుల పరిశుభ్రత, రోగుల ఆరోగ్య భద్రతే ధ్యేయం ఆన్నారు. ఆసుపత్రిలో ప్రతి కలర్ గల 2500 దుప్పట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పలు విభాగాలలో ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను ప్రతిరోజు చేంజ్ చేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సిఎస్‌ఆర్‌ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జి 1 వెంకట తులసమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ జి 2 నాగమణి, లియో టెక్ ప్రాసెస్ సూపర్వైజర్, ప్రసాద్ రావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి తుగ్గలి

గ్రామాల అభివృద్ధి వైసిపి ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. బుధవారం తుగ్గలి మండలం నల్లగుండ్ల, నునుసరాళ్ల తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నాగేశ్వరావు, నల్లగుండ్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగింది. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవానికి సంక్షేమ పథకం అందే విధంగా చొరవ తీసుకున్నారని అన్నారు. ప్రజల వద్దకు అన్ని సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మాజీ జడ్‌పిటిసి జగన్నాథ్ రెడ్డ, నాగేష్‌యాదవ్ ,ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, టిఎండి హుస్సేన్, నాగభూషణంరెడ్డి, సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, ముక్కెళ్ళ గిడ్డయ్య,, రఘు, ఈశ్వర్‌రెడ్డి, మునిరెడ్డి, సీనియర్ మేటి నాగరాజు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలు బడిలో ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బడిబయట ఉండే పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్‌ఎంలను, ఎంఇఒలను కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. బుధవారం నగరంలోనీ బి.క్యాంప్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, గాయత్రి ఎస్టేట్‌లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేరిన వారి వివరాలన్ని స్టూడెంట్ ఇన్ఫోలో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పాఠశాల నుంచి బయటికి వెళ్లిన విద్యార్థులు ఎంతమంది ఉన్నారు. వెళ్లిన వారిలో ఎంతమంది టిసి తీసు కుని వెళ్లారు. ఎంతమంది టిసి తీసుకోకుండా వెళ్లారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. 60 మందికి టిసిలకు జారీచేయక పోవడంతో ఎందుకు టీసీలు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రైవేట్ యాజమాన్యాలు తరగతులు పూర్తిచేసిన వారందరికీ టీసీలు ఇవ్వాలన్నారు. కలెక్టర్ వెంట డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ హనుమంతరావు, ఎంఇఒలువిజయ కుమారి, ప్రభావతమ్మ, ఉన్నారు.

కర్నూలు సి.క్యాంపు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కలెక్టర్ జి.సృజన

ఇరుకు రోడ్ల పక్కనే ఇబ్బందికర స్తంభాలు

మార్పునకు స్పందించని అధికారులు
వెంటనే చర్యలు తీసుకోవాలి : పిపిఎస్ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో అంతంత మాత్రంగా ఉండే ఇరుకైన రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు రద్దీగా ఉండే రోడ్ల మూలమలుపులో కొత్త కరెంటు పోళ్లు వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పట్టణ పౌరసంక్షేమ సంఘం(పిపిఎస్-ఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు వెంకటేశ్వర కళ్యాణ మండపం సమీపంలో వెంకటరమణ కాలనీ ప్రధాన రోడ్డు మూలమలుపులో ఆర్చీ దగ్గర కొత్త విద్యుత్ స్తంభాలు వేసి శిథిలమైన పాత స్తంభాలను అక్కడే వదిలేశారు. విరిగినస్తంభాలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని అన్నారు. స్థానిక ప్రజలు తాళ్లతో కట్టి కింద పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఇంత ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు వేలాడుతున్నా సమీపంలో విద్యుత్ కార్యాలయం ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. బిల్లులపై ఐదారు రకాల అదనపు కరెంటు చార్జీలు వేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై చూపడం లేదని విమర్శింస్తున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొనివృధాగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవసరమైన నిధులు కేటాయించి ట్రాఫిక్ తోపాటు ఇరుకు రోడ్లలో ఇబ్బందిగా ఉండే విద్యుత్ స్తంభాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు

ఇండస్ట్రియల్ హబ్‌కు భూమిని గుర్తించండి : జెసి

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్ : ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య రెవెన్యూ, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎపిఐఐసి భూములకు సంబంధించి రెవెన్యూ, సంబంధిత అధి కారులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమా వేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కోసం అవసరమైన భూము లను త్వరితగతిన సేకరించి ఎపిఐఐసి వారికి అందజేయాలని కర్నూలు ఆర్‌డిఒ తహశీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా అక్కడ తాగు నీటి కోసం ఏర్పాటు చేయనున్న పైప్‌లైన్స్ ఉన్న అడ్డంకులను కూడా తొలగించేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. ఎపిఐఐసికి కేటాయించిన భూములను కూడా ముటేషన్స్ ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ టి.కృష్ణమోహన్ రావు, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, సర్వే ఎడి శ్రీరామ్మోహన్, కర్నూలు రూరల్ తహశీల్దార్ ఆర్.శివరాముడు, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, ఓర్వకల్లు తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి ఎన్.మౌర్య

సి బెళగల్ స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఇఒ వెంకటరంగారెడ్డి

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : డిఇఒ

ప్రజాశక్తి-సి బెళగల్

ప్రభుత్వ బడులలో పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని డిఇఒ వెంకటరంగారెడ్డి హెచ్‌ఎంలకు సూచించారు. బుధవారం సిబెళగల్ హైస్కూలులో స్కూలు కాంప్లెక్స్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎంపిడిఒ రాముడు, ఎంఇఒలు ఆడమ్ బాషా, జ్యోతి సమక్షంలో సమీక్షించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు బడిలో చేర్పించాలని, నాణ్యమైన విద్యను అందించి వేళలు పాటించి తీర్చి దిద్దాలని పేర్కొన్నారు. నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

క్రిష్ణగిరి ఎపిజిబిని పరిశీలించిన ఆర్ఎం

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును ఆర్ఎం వెంకటరమణ సందర్శించి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో మొత్తం బ్రాంచీలు 61 ఉన్నాయన్నారు. బ్యాంకుకు రూ.2347 కోట్లు డిపాజిట్లున్నాయని, రూ.4813 కోట్లు టర్నోవర్ ఉందని అన్నారు. వ్యవసాయ, హౌసింగ్ లోన్లు, బంగారు రుణాలు, డ్వాక్రారుణాలు, విద్యా సదుపాయానికి రుణాలు సకాలంలో ఇచ్చే విధంగా ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. రూ.23 కోట్ల వ్యవసాయ రుణాలు , డ్వాక్రా రుణాలు రూ.10 కోట్లు రుణ సదుపాయం కల్పించిందని తెలిపారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మొత్తం రూ.54 కోట్లు రుణాలు ఇవ్వగా రూ.తొమ్మిది లక్షల బకాయి ఉందని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ షేక్ రజాక్, ఫీల్డ్ అసిస్టెంట్ శివప్రసాద్, క్యాషియర్ రాజేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం: డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రామగిడ్డయ్య అన్నారు. బుధవారం ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఒ సందర్శించారు. రికార్డులను, రిపోర్టులను వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని యాపులలోను అన్ని ప్రోగ్రామ్స్‌ను అప్లోడ్ చేయాలని అన్ని జాతీయ ప్రోగ్రామ్స్ 100 శాతం ఉండే విధంగా చూసుకోవాలని రానున్నది రైనీ సీజన్ కాబట్టి డెంగీ దోమలు వాటర్ బాండ్ డిసీజెస్ వెక్టార్ బాండ్ డిసీజెస్ ప్రబలకుండా చూసుకోవాలని అన్నారు. పంచాయతీ వారితో చెప్పి దిబ్బలు మురికి కాలువలు శుభ్రం చేయించాలని వాటర్ పైపులు లీకేజీ ఉన్నచో రిపేరు చేయించాలని అంటు వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆశ ఎఎన్ఎంలు పంచాయతీ వారితో సహకరించాలని వారి ద్వారా పనులు చేయించుకోవాలని వైద్యాధికారుల సహకారం కూడా ఉండాలన్నారు. ప్రజలకు అంటువ్యాధుల గురించి వివరించాలని తగు జాగ్రత్తలు సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాంలో వెల్దుర్తి టు సచివాలయాన్ని సందర్శించి అక్కడ ప్రోగ్రాంలో అటెండ్ అయ్యి వచ్చిన వారందరికీ మందులు లాబ్ పరీక్షలు చేయాలన్నారు. మధ్యాహ్న సమయంలో ఆరోగ్య శ్రీ కార్డు కింద ఆపరేషన్ చేయించుకున్న వారిని సందర్శించాలని వారికి మందులు అన్నీ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామస్థాయిలో ప్రజలందరికీ ఆశ,ఎఎన్ఎం గృహాలను సందర్శించి వారికి తగు ఆరోగ్య సూచనలు సలహాలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఎఎన్ఎం ఆశాలు ఎమ్మెల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

ఉలిందకొండ పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఒ

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. బుధవారం మండలంలోని గుండ్లకొండ, ఎంకె.కొట్టాల గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి గుమ్మనూరు హాజరయ్యారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించినట్లు చెప్పారు. సచివాలయ, వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తెలిపారు. గుండ్లకొండ పంచాయతీలోనే ఇప్పటివరకు అర్హత ఉన్న వారందరికీ వివిధ సంక్షేమ పథకాలతో సుమారు రూ.7.75 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. గ్రామంలో రూ.10 లక్షలతో మెయిన్ రోడ్డు, రూ.10 లక్షలతో డ్రెయినేజీ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామి, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబా, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచి షేక్ కాసింబీ, ఆమె కుమారుడు, వైసిపి నాయకులు గఫూర్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

రోడ్డు దగ్గర నిరసన చేపడుతున్న నాయకులు, రైతులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని బైచిగేరి నుంచి పెద్దకడబూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ రోడ్డు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డుపై అడుగుకో గుంత పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అసలే వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు నిలిచి ప్రయాణించేందుకు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. రద్దీ రహదారి కావడంతో ప్రయాణించే సమయంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయన్నారు. తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు. అలాగే పెద్దతుంబలం గ్రామంలో రోడ్డు చాలా అధ్వానంగా ఉందన్నారు. స్కూటర్లు, బండ్లు, ప్రజలు నడిచే పరిస్థితి లేదని తెలిపారు. అలాగే అడవిలో రోడ్డు దాదాపు ఒకటిన్నర కిలోమీటరు సరిగా లేదన్నారు. దాదాపు వేయి మంది ఆయకట్టు రైతులు ఇదే దారి వెంట ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. గ్రామ నాయకులు హనుమంత రెడ్డి, ముత్తన్న, వీరన్న, నరసప్ప పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- డిఇఒ రంగారెడ్డి

మాట్లాడుతున్న డిఇఒ రంగా రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

బడి బయట ఉండే పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని డిఇఒ రంగారెడ్డి తెలిపారు. బుధవారం కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంప్లెక్స్ సమావేశాల వల్ల ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడానికి, పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే తోటి వారి అనుభవాలు పంచుకోవడానికి, బోధన, అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని చెప్పారు. పాఠశాలలో డ్రాపౌట్ అయిన విద్యార్థులను గుర్తించి, వలసలో ఉండే విద్యార్థులను వాలంటీర్ల ద్వారా గుర్తించి బడిలో చేర్పించాలని అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ సమావేశాలు ప్రతినెలా మూడో వారంలో నిర్వహించుకోవాలని తెలిపారు. ఎంఇఒలు మోహినుద్దీన్, నాగేశప్ప, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, సంజన్న, సిఆర్‌పి అనంతరామ్ పాల్గొన్నారు.

రేకుల షెడ్డులోనే చదువులు..!

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖాధికారులు

ప్రజాశక్తి - ఆదోని

నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామని, కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తున్నామని పాలకులు ఊదరగొడుతూనే ఉన్నారు. ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆదోనిలోని విజయభాస్కర్ రెడ్డి కాలనీలోని ఎన్.రామయ్య మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో సౌకర్యాల్లేక విద్యార్థులు రేకుల షెడ్డులో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. 'జగన్ మావయ్య... ఒకే రూములో 106 మంది ఎలా ఉండాల'ని విద్యార్థులు వాపోతున్నారు.

పట్టణంలోని విజయ భాస్కర్ రెడ్డి కాలనీలో ఉన్న ఎన్.రామయ్య మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సౌకర్యాల్లేక రేకుల షెడ్డులోనే చదువులు కొనసాగిస్తున్నారు. కనీసం బాత్‌రూములు, టాయిలెట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. తాగడానికి నీటి సౌకర్యం కూడా సరిగ్గా లేదని విద్యార్థులు వాపోతున్నారు. అసలే మురికివాడ కావడం వల్ల పేదలు, కూలీల కుటుంబాలకు చెందిన చిన్నారులే ఈ పాఠశాలకు వస్తున్నారు. పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో రేకుల షెడ్డులోనే పాఠాలు చెబుతున్నారు. గోడల్లో చీలికలు రావడంతో ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గతంలో వార్త పత్రికల్లో ప్రచురించగా స్పందించిన అధికారులు ఈ పాఠశాలకు నాడు-నేడు కింద శాశ్వత భవనం మంజూరు చేశారు. విద్యార్థుల సమస్యలను పలుమార్లు వెలికితీయగా అధికారులు స్పందించి నాడు-నేడు కింద భవన నిర్మాణానికి రూ.42 లక్షల నిధులు మంజూరు చేశారు. 106 మంది విద్యార్థులకు ఒకే గది నిర్మించడం వల్ల స్థలం చాలదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అక్కడ ఇంకా స్థలం మిగిలి ఉందని, అధికారులు మరికొన్ని గదులు నిర్మిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నారు. 106 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఒకే గది నిర్మించడం ఏమిటని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆగిన నిర్మాణం

పాఠశాలలో నాడు-నేడు కింద అద్భుతంగా పని చేయిస్తున్న ప్రధానోపాధ్యాయులును డిప్యూటేషన్‌పై పంపడంతో ఆ పనులు కూడా ఆగిపోయాయి. మున్సిపల్ అధికారులు, ఆదోని ఎంఇఒ మేల్కొని నూతనంగా నిర్మిస్తున్న ఎన్.రామయ్య మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో మరిన్ని గదుల నిర్మాణం చేపట్టాలని, ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్డు కూడా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నందున విద్యార్థులను సురక్షితమైన ప్రదేశానికి మార్చాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. నాడు-నేడు కింద జరుగుతున్న పనులకు ఆటంకం కలుగకుండా ఇక్కడ విధులు నిర్వర్తించే ప్రధానోపాధ్యాయులును తిరిగి నియమించాలని కోరుతున్నారు.

పనులకు ఆటంకం కలుగకుండా చర్యలు

- ఎంఇఒ శివరాములు

ఎడ్యుకేషన్ చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌కు తాత్కాలికంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులును సబ్జెక్టు టీచర్‌గా కేటాయించాం. పనులకు ఆటకం కలుగకుండా చర్యలు తీసుకుంటాం. సర్దుబాటు పూర్తికాగానే ప్రధానోపాధ్యాయులును తిరిగి అక్కడికే పంపుతాం.

రేకుల షెడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాల

నాడు-నేడు కింద అసంపూర్తిగా నిలిచిన భవనం

రక్తహీనతను పారదోలుదాం

- ఐసిడిఎస్ కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్

అవగాహన కల్పిస్తున్న లీలావతి

ప్రజాశక్తి - ఆదోని

తల్లి, బిడ్డకు పౌష్టికాహారం అందజేసి రక్తహీనతను పారదోలే దిశగా కృషి చేద్దామని ఐసిడిఎస్ కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్, పర్యవేక్షకులు లీలావతి తెలిపారు. బుధవారం ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడు నెలల్లోపు గర్భిణుల వివరాలను నమోదు చేసి కాన్పు అయిన ఆరు నెలల వరకు పౌష్టికాహారం ఇవ్వాలని తెలిపారు. వచ్చే నెల నుంచి గర్భిణీ, బాలింతలకు నెలకు మూడు కిలోల బియ్యం, కిలో కంది పప్పు, అర లీటర్ వంటనూనె, 25 కోడిగుడ్లు, ఐదు లీటర్ల పాలు ఇస్తున్నట్లు చెప్పారు. కాన్పు అయిన మహిళకు వైఎస్ఆర్ కిట్టు పేరుతో రాగి పిండి రెండు కిలోలు, కిలో గోధుమపిండి, కిలో జొన్న పిండి, పావు కిలో ఖర్జూరం, కిలో బెల్లం ఇస్తున్నామన్నారు. ప్రతి గర్భిణీకి రక్తం 12 గ్రాములు తగ్గకుండా ఉండాలని తెలిపారు. మొదటి నుంచి కాన్పు జరిగే సమయంలో గర్భిణీ 8 నుంచి 10 కిలోల బరువు పెరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తల్లి బలంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తుందని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండేలా చర్యలు

- ఎస్ఎస్ఎ పిఒ డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి - చిప్పగిరి

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, ఎస్ఎస్ఎ పిఒ డాక్టర్ కె.వేణుగోపాల్ విద్యాధికారులకు సూచించారు. బుధవారం చిప్పగిరి మండల కార్యాలయంలో ఎంపిడిఒ కొండయ్య అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, విద్య శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో డ్రాపౌట్స్ విద్యార్థుల గురించి తెలుసుకొని వారిని పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో మొత్తం 1,072 మంది విద్యార్థులు చైల్డ్ ఇన్ఫోలో లేరని, వాలంటీర్ల సహాయంతో వివరాలను సేకరించి పొందుపరచాలని సూచించారు. మండలంలో ఉన్న విద్యార్థులు వేరే రాష్ట్రాల్లో చదువుతుంటే వారి వివరాలను కూడా సేకరించి వారిని అవుట్ సైడ్ స్టేట్‌లో పొందపరచాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిజిటల్ విద్య బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంఇఒలు సావిత్రమ్మ, బాల నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామనీలా పాల్గొన్నారు.

విద్యాధికారులతో మాట్లాడుతున్న వేణుగోపాల్

లబ్ధిదారుల చెంతకు సేవలు : వైసిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

'జగనన్న సురక్ష'తో లబ్ధిదారుల చెంతకు సేవలు చేరుతున్నాయని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలోనూ, మంత్రాలయంలోని సచివాలయం-3 పరిధిలోనూ ఎంపిడిఒ మణిమంజరి అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తెచ్చి గ్రామాల్లోనే ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు, ఎలాంటి సేవలు అవసరమైనా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరులు అధికారుల సహకారంతో అందిస్తున్నారని చెప్పారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సర్పంచులు బెస్త అంజినయ్య, తెల్లబండ్ల భీమయ్య, మండల సచివాలయ కో కన్వీనర్ వికెసి రాఘవేంద్రాచారి, తహశీల్దార్ చంద్రశేఖర్, చెట్నిహల్లి ఎంపిటిసి రామాంజనేయులు, మాజీ సర్పంచి అల్లింగప్ప పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో ఎడతెరపీ లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆవదూడ వంక పొంగిపొర్లడంతో నీళ్లు ఇళ్లలోకి చేరాయి. మర్చంట్ క్లబ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణమంతా వర్షపు నీరు నిలవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ : పట్టణంలోని ఎల్‌బి స్ట్రీట్, పాత ఓవర్ బ్రిడ్జి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిలిచిన వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. కల్వర్టు వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికులతో తొలగించి నీరు పారేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

వంకలను పరిశీలిస్తున్న కమిషనర్

ఆదోని డివిజన్‌లో వర్షపాతం : గత రెండు రోజుల నుంచి ఆదోనిలో ఎడతెరపీ లేకుండా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బుధవారం ఆదోని డివిజన్ మొత్తం 144.4, సగటు 16.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆదోని 10.2, హోళగుంద 6.2, పెద్దకడబూరు 10.6, ఎమ్మిగనూరు 18.2, నందవరం 19.4, గోనెగండ్ల 19.6, మంత్రాలయం 25.8, కోసిగి 26.2, కౌతాళం 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రోడ్లు చిత్తడిగా మారి, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలో నీరు చేరి జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు తెలిపారు.

తుంగభద్రకు కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి-హోళగుంద

కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ, చిత్రదుర్గ, బెళగావి, చిక్కమంగళూరు, తదితర ప్రాంతాల్లో గతవారం రోజులుగా అధిక వర్షాలు కురుస్తుండడంతో తుంగభద్ర డ్యాంకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. రోజుకు 1,08,119 క్యూసెక్కుల నీరు తుంగభద్రలోకి వచ్చి చేరుతోంది. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా ప్రస్తుతం 55 టిఎంసిలుగా ఉంది. జలాశయ గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 1611.27గా ఉంది. గత రెండు నెలలుగా వర్షాలు లేక డ్యాంకు వరద నీరు రాకపోవడంతో ఈ ఏడాది ఎల్ఎల్‌సి కాల్వ కింద సాగు ప్రశ్నార్థకమే అనుకున్న అన్నదాతలకు ప్రస్తుతం తుంగభద్ర డాం వరద నీరు వచ్చి చేరతుండడంతో అన్నదాతలు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈనెల 28న హెచ్ఎల్‌సికి, 29న ఎల్ఎల్‌సికి టిబి డ్యాం నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. గతేడాది జులై 23న తుంగభద్ర డ్యామ్‌లో 104 టిఎంసిల నీటి నిల్వ ఉండేది.

ఇసుకను సొమ్ము చేసుకుంటున్న నాయకులు

- బీఎస్పీ నాయకులు రామలింగయ్య

ప్రజాశక్తి-ఆలూరు

పేదలకు అందని ఇసుకను అధికార పార్టీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రామలింగయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవాలంటేనే కష్టమైపోయిందని తెలిపారు. ఇసుక అందక మధ్యతరగతి కుటుంబాలు ఇల్లు నిర్మించుకోలేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. వైసిపి నాయకులు మాత్రం సొమ్ము చేసుకొని పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం మాఫియా పెట్రేగి పోతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. వేదవతి నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైనా, వేదవతిలోని ఇసుకతో నాయకులు పబ్బం గడుపుతున్నారన్నారు. ప్రజలు ఇకనైనా మేలుకొని బహుజనుల కోసమే పని చేసే నాయకులను ఎన్నుకోవాలని కోరారు.

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరు ఎస్సీ కాలనీలో పోలింగ్ కేంద్రం 205 పరిధిలోని ఓటర్ల జాబితాను పరిశీలించారు. బుధవారం బిఎల్ఒ శ్రావణితో కలిసి యూనిట్ ఇన్‌ఛార్జీ తలారి అంజి, పోలింగ్ బూత్ ఇన్‌ఛార్జీ క్రాంతి కుమార్ పరిశీలించారు. కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి జాబితాలోని ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరూ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్పృహ కోల్పోయిన విఆర్ఒ

- ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని మండిగిరి విఆర్ఒ హనుమంతరావు సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం స్పృహ తప్పి పడిపోయారు. గమనించిన స్థానిక సిబ్బంది స్థానిక ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఎన్‌హెచ్ రోడ్డుపై ఉన్నతాధికారులు చాలా ఒత్తిడికి గురి చేస్తున్నట్లు, పని ఒత్తిడి వల్లే ఉద్యోగులు ఇబ్బందికి గురవుతున్నారని ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మక్కాలో ఆదోని వాసి మృతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నుంచి హజ్ చేయడం కోసం మక్కాకు వెళ్లిన యాత్రికుడు ముండి రఫీక్ అహ్మద్ (68) మక్కాలో బుధవారం మృతి చెందారని మత గురువులు ముఫ్తి ఆసీఫుద్దీన్ ఖాద్రీ, ఖాలీద్ నిజామి, హఫీజ్ షబ్బీర్ అహ్మద్, సాజిద్ నిజామి తెలిపారు. జూన్ 9న ఆదోని నుంచి మక్కాకు బయల్దేరిన రఫీక్ అహ్మద్ అక్కడ చురుగ్గా ప్రార్థనల్లో పాల్గొని ఉమ్రా కూడా పూర్తి చేశారన్నారు. జూన్ 16న రాత్రి అకస్మాత్తుగా కిందికి పడిపోవడంతో తోటి యాత్రికులు మక్కాలోని ఆస్పత్రిలో చేర్పించారని తెలిపారు. తోడుగా ఉండేందుకు ఒమాన్‌లో ఉద్యోగం చేస్తున్న కొడుకు షేక్ అహ్మద్ ఒమాన్ నుంచి మక్కాకు వెళ్లారని చెప్పారు. కొద్దిరోజులకు కోలుకున్న రఫీక్ అహ్మద్‌కు వైద్యుల సహాయంతో హజ్ కూడా చేపించారన్నారు. రఫీక్ అహ్మద్ కొలుకొని క్షేమంగా వస్తారని కుటుంబ సభ్యులు ఆశించారన్నారు. లో బిపి రావడంతో ఆయన మృతి చెందారని తెలిపారు. రఫీక్ అహ్మద్‌కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

జాయింట్ భవనం వద్ద లీకేజీ ఉందన్న డిఇ కర్రెన్న

ప్రజాశక్తి - మంత్రాలయం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనం జాయింట్ వద్ద లీకేజీ ఉందని, వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత లీకేజీ సమస్య లేకుండా పరిష్కరిస్తామని డివిజనల్ ఇంజినీర్ కర్రెన్న తెలిపారు. బుధవారం పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ... రెండు భవనాల క్రాస్ వద్ద వరండాలో ఈ సమస్య ఉందని తెలిపారు. అలాగే పాఠశాల భవనంపై వర్షపు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన పైపు ఎత్తుగా ఉన్నందున శ్లాబ్‌పై నీరు నిలిచి ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే ఈ పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు విఠోబరావు, ఉపాధ్యాయులు రామన్న, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాలు

- ఎంపిపి అమ్రేష్

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి మండల కన్వీనర్ ప్రహ్లాద చారి, మండల అధ్యక్షులు అమ్రేష్ తెలిపారు. బుధవారం సచివాలయం-3లో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలు గత ప్రభుత్వంలో పథకాలు ఎలా అందాయో, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పథకాలు ఎలా అందుతున్నాయో గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్లు పొందాలంటే నాయకుల ఇంటి చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వారని తెలిపారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజల కష్టాలు విన్న ముఖ్యమంత్రి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో వాలంటీరు వ్యవస్థ తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో పథకాలు ఇతర రాష్ట్రాలు అమలు చేయడానికి ముందుకు వస్తున్నాయన్నారు. ఇలాంటి పరిపాలన గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదన్నారు. అనంతరం వాలంటీర్లకు ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలు, సేవా మిత్ర, సేవరత్న అవార్డులు అందజేశారు. ఎంపిడిఒ సుబ్బరాజు, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఉప సర్పంచి తిక్కయ్య, వైసిపి నాయకులు అవతారం, రామన్న గౌడ్, నాగభూషణ్, చౌదరి బసవరాజ్, వెంకటరామరాజు, నర్సారెడ్డి, రామన్న, ఉమాపతి, హుస్సేని పాల్గొన్నారు.

ధ్రువపత్రాలను అందజేస్తున్న నాయకులు

విద్యార్థులతో చెలగాటమాడుతున్న వైసిపి

- జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనులు నాసిరకంగా చేసి విద్యార్థుల జీవితాలతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆయన అనుచరులు చెలగాటమాడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి విమర్శించారు. స్థానికంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల శ్లాబ్ నుంచి నీరు లీకేజీ కారణంగా కారుతోందని తెలుసుకుని తిక్కారెడ్డి ఆదేశాలతో పరిశీలించిట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను వైసిపి ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. ప్రారంభమైన నాలుగు నెలలకే చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు కారుతోందని, పెద్ద వర్షం వస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సంపాదన కోసమే నాసిరకంగా పనులు చేశారని, నాణ్యత లోపమే ఇలాంటి లీకేజులకు కారణమని తెలిపారు. ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలుగు యువత జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి పన్నగ నాగశయన దేశాయి స్వామి, అనంత శయన దేశాయి స్వామి, తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శంకర్ నాయక్, తెలుగు యువత మండల అధ్యక్షులు మాధవరం సాయి కుమార్ రెడ్డి, అయ్యప్ప, చిలకలడోన బసవరాజు, ఐ టిడిపి నాయకులు చిదానంద, ఎస్సీ సెల్ నాయకులు శివ పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలిస్తున్న నాయకులు

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే చర్యలు

- పురుగు మందు దుకాణాల్లో ఎఒ తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహించే దుకాణాలను మూసేస్తామని ఎఒ వరప్రసాద్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని కల్లుకుంట గ్రామంలో వివిధ పురుగుమందు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కల్లుకుంట గ్రామంలో శ్రీహనుమాన్ ట్రేడర్స్, లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్, గురు దత్తాత్రేయ ఫర్టిలైజర్ తదితర షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుకాణ యజమానులు రిజిస్టర్లు క్రమం తప్పకుండా రాసుకోవాలని తెలిపారు. రైతులకు పురుగుమందులు అమ్మేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎఒ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ రామాంజనేయులు

ప్రజాశక్తి-ఆలూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఉమ్మడి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తున్నందున గ్రామ, పట్టణ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ రామాంజనేయులు సూచించారు. బుధవారం కలెక్టర్ సృజన ఆదేశాల మేరకు గుంతకల్ రోడ్డులోని ప్రమాదకరమైన కళ్లి వంకను తహశీల్దార్, డిటి విజయ్ కుమార్, ఆర్ఐ బసవన్న గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో కళ్లి వంక ఉధృతంగా ప్రవహించే సమయంలో వంకను దాటుతూ కొందరు ప్రయాణికులు మృతి చెందగా, కార్లు, బైక్‌లు కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. చిన్న వంక, పెద్ద వంక అయినా నీటి ఉధృతి తగ్గిన తర్వాతే వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు దాటాలని సూచించారు. గ్రామ, పట్టణాల్లో పాత ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు గ్రామస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు. ప్రజలు సహకరించి మట్టి మిద్దెలో, వాగులు, వంకల దగ్గర జాగ్రత్తగా ఉండాలని సూచించారు. **చిప్పగిరి** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మినారాయణ విలేకరులతో మాట్లాడారు. పది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మట్టి మిద్దెల్లో నివసిస్తున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లోనూ అధిక వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, ఇప్పటికే మట్టి మిద్దెలు పూర్తిగా తడిసి ఉంటాయని చెప్పారు. ముందు జాగ్రత్తలు తీసుకొని బంధువులు ఇంట్లో, మరో ప్రాంతంలోనైనా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు పడే సమయంలో విద్యుత్ స్తంభాల దగ్గర, కూలడానికి సిద్ధంగా ఉన్న మిద్దెల దగ్గర ఉండకూడదన్నారు. రైతులు పశువులను విద్యుత్ స్తంభాలకు కట్టేస్తుంటారని, ఇది చాలా ప్రమాదకరమని, అలా చేయవద్దని సూచించారు. మట్టి మిద్దెలు కూలిన వారు సంబంధిత రెవెన్యూ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలన్నారు.

కళ్లి వంకను పరిశీలిస్తున్న అధికారులు

కారుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

- సందర్శించిన వైసిపి నాయకులు

పాఠశాలను సందర్శిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

కురుస్తున్న వర్షాల కారణంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత శ్లాబ్ గోడల్లో నుంచి నీరు కారుతోందని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి భీమయ్య తెలిపారు. బుధవారం పాఠశాలను వారు పరిశీలించారు. నూతన పాఠశాల భవనంలో వర్షపు నీటి వల్ల కారుతోందని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు సచివాలయ కో కన్వీనర్ వికెసి రాఘవేంద్రాచారి నీటి లీకేజీ ఉన్న ప్రాంతాలను పరిశీలించి, కారణాలను పరిశీలించారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని భవన నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కరుణాకర్ రెడ్డికి తెలిపారు. వర్షపు నీరు కిందికి వెళ్లేలా ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే పనులు ప్రారంభించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో ఆన్‌లైన్ క్లాస్‌లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి విద్యా బోధనలో పురోగతి సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఉపాధ్యాయులు రామన్న, పిఇటి నరసింహరాజు ఉన్నారు.

ఉపాధ్యాయుల్లేని ప్రభుత్వ పాఠశాల...

- గార్లదిన్నె ప్రభుత్వ పాఠశాల ముందు ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు ధర్నా

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర ప్రశ్నించారు. బుధవారం మండలంలోని గార్లదిన్నె పాఠశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ చెబుతున్నారని అన్నారు. విద్యార్థులు చదువుకోవడానికి గదుల్లేక వరండాల్లో చదివే పరిస్థితి ఉందన్నారు. వంట గది లేక తరగతి గదిలో వంట చేసే దుస్థితి ఉందన్నారు. పాఠశాలలో 90 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడూ లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఉపాధ్యాయులు, తరగతి గదుల్లేక విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులను, తరగతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. లేకపోతే తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, రవి, చిన్న, మహేష్, బాషా పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IInd. JUNIOR CIVIL JUDGE: ADONI.
O.S. No. 381/2022.

Between:
T. Zaheer Ahmed. ...Plaintiff.
AND
N. Reshma. ...Defendant.

SUMMONS TO DEFENDANT

To
N. Reshma, W/o T. Zaheer Ahmed,
D/o Narayanapet Abdul Rahiman,
D. No. 16/234, Near Chunnam Bhatti Masjid,
YEMMIGANUR-518 360. Kurnool Dist.

Whereas the above named Plaintiff filed the above suit against the Defendant for passing a Decree of Divorce in favour of the Plaintiff by dissolution of marriage between the Plaintiff and the Defendant, held on 15-01-2017.

You are hereby directed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 21-08-2023 at 10.30 A.M. Failing which the matter will be heard and decided in your absence.

By order of the Court.
J.VENKATESULU,
ADVOCATE FOR THE PLAINTIFF,
ADONI.

సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

ఎడతెరిపి లేని వర్షం..

- ఆందోళన చెందుతున్న రైతులు ప్రజలు
- వందల ఎకరాల్లో వర్షపు నీరు ..
- కూలెందుకు సిద్ధంగా మట్టి మిద్దెలు
- జిల్లా వ్యాప్తంగా 141.2 మిమీ. సగటు వర్షపాతం
- నందికొట్కూరు మండలంలో అత్యధికం

కుందూ నదిలో వరద నీరు వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం పడటం వలన ప్రజలు ఏమి పనులు చేసుకోవడానికి విలులేకుండా పోయింది. బంగాళా ఖాతంలో అల్పపీడనం బలపడటంతో వాయు గుండంగా మరే అవకాశం ఉన్నందున ఇంకా రెండు, మూడ్రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నంద్యాల, కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాలను రెడ్ అలర్ట్ గా ప్రకటించారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మంగళ వారం జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. జిల్లాలోని 29 మండలాల్లో వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటు వర్షపాతం141.2 మిల్లీ మీటర్లు నమోదు కాగా నందికొట్కూరు మండలం లో అత్యధికంగా 38.2 మిమీ. నమోదైంది. అత్యల్పంగా చాగలమర్రి మండలంలో 5.6 మిమీ వర్షపాతం నమోదైంది. ఇతర మండలాల్లో ఈ విధంగా ఉంది. ఈ వర్షాలు రైతులకు అనుకూలంగా ఉంటాయని వ్యవసాయ శాస్త్ర వేత్తలు పేర్కొంటున్నారు. **కొత్తపల్లి :** గత వారం రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రోజురోజుకు వ్యవసాయ పొలాల్లో వర్షపు నీరు చేరి వేసిన పంటలన్నీ చనిపోయే పరిస్థితి నెలకొంది. అలాగే పలు గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు ఎప్పుడు కూలుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలు కాలనీలలో వర్షపు నీరు రోడ్లపై చేరి ఎక్కడ చూసినా మురికి కుంటలే నిదర్శన మిస్తూ వర్షాలు ఎప్పుడు తగ్గుతాయని ఎదురుచూస్తున్న సంఘటన కొత్తపల్లి మండలంలో చోటు చేసుకుంది. **బండి ఆత్మకూర్ :** బండి ఆత్మకూరు మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కుందునదికి వరద నీరు ప్రవాహం వచ్చి జలకళతో పరవళ్లు తొక్కుతోంది. మండలంలోని మద్దిలేరు, గుంపెన వాగు, పోతుల వాగు, జల్లా వాగు, వర్షపు నీరుతో ప్రవహించడంతో రైతుల్లో గ్రామ ప్రజల్లో సంతోషం వెల్లి విరుస్తోంది. జూన్ నెలలో వర్షపాతం నమోదు కాకపోవడం జులై నెల చివరన ఆశించిన స్థాయి వర్షపాతాలు నమోదు కావడంతో మండలంలోని రైతన్నల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడి తెలుగంగ ప్రాజెక్ట్ ద్వారా కేసీ కెనాల్ ద్వారా సాగునీరు అందుతేనే మండలంలో వ్యవసాయం మొదలవుతుందని వర్షాధార పంటలు తక్కువగా ఉన్న బండి ఆత్మకూరు మండలంలో రైతులు కేసీ కెనాల్ తెలుగంగ ప్రాజెక్టుల కిందనే భూములు సాగు చేయడం జరుగుతుందని మంచిగా వర్షాలు పడాలని రైతులు ఆశిస్తున్నారు.

కొత్తపల్లి మండలంలో కాలువలో ప్రవహిస్తు నీరు

మండలం	మి.మీ.
జూపాడు బంగ్లా	36.6
బండి ఆత్మకూరు	36.0
వెలుగోడు	35.6
మహానంది	35.4
మిడ్తూరు	34.2
గోస్పాడు	34.2
నంద్యాల	32.8
గడివేముల	32.2
పగిడ్యాల	30.8
కొత్తపల్లె	26.8
పాములపాడు	24.6
సిరివెళ్ల	24.4
కోయిలకుంట్ల	24.0
రుద్రవరం	23.4
ఆత్మకూరు	21.2
పాణ్యం	21.2
బేతంచెర్ల	20.2
దొర్నిపాడు	19.2
సంజామల	16.4
ప్యాపిలీ	15.8
డోన్	14.4
ఆళ్లగడ్డ	14.2
బనగానపల్లె	13.8
అవుకు	9.2
ఉయ్యాలవాడ	8.4
శ్రీశైలం	8.2
కొలిమిగుండ్ల	7.6
చాగలమర్రి	5.6

నేరాల్లో గణనీయమైన తగ్గుదల

డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నేరాల్లో గణనీయమైన తగ్గుదల నమోదైందని డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం కర్నూలు ఎస్పీ కార్యాలయంలో రెండు జిల్లాల పోలీస్ అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిజిపి మాట్లాడుతూ గత ఆరు నెలల నేర సమీక్ష చేశామని చెప్పారు. హత్యలు, హత్యాయత్నాలు వంటి శారీరక నేరాలు కర్నూలు జిల్లాలో 27 శాతం, నంద్యాల జిల్లాలో 25 శాతం తగ్గాయని చెప్పారు. మహిళలపై నేరాలు కర్నూలు జిల్లాలో 46 శాతం, నంద్యాల జిల్లాలో 65 శాతం తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక సర్వే చేసి ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, దాంతో కర్నూలు జిల్లాలో 39 శాతం, నంద్యాల జిల్లాలో 36 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. పోక్సో కేసులు కూడా 65 శాతం తగ్గాయని తెలిపారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలు, దిశ యాప్ బాగా వినియోగంలోకి తేవడం వల్ల నేరాలు తగ్గాయని చెప్పారు. కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ తో మంచి మార్పులు వచ్చాయన్నారు. రౌడీలపై గట్టి చర్యలు తీసుకున్నామని, పిడి యాక్ట్ పెడుతున్నామని అన్నారు. ప్రతి పోలీస్ 10 కేసులు తీసుకుని ట్రయల్ చేస్తున్నారని, దీని ద్వారా నేరాలు మరింత తగ్గించ వచ్చని అన్నారు. ట్రయల్ కేసుల్లో 62 శాతం రికార్డ్ స్థాయిలో ఉన్నాయన్నారు. 100 మంది సూపర్ న్యూమరీ డిఎస్పీలను రెగ్యులర్ చేస్తున్నామని, దాంతో ఎస్సైలకు సిఐ ప్రమోషన్లు ఇవ్వవచ్చని తెలిపారు. మిస్సింగ్ కేసులపై తప్పుడు ఆరోపణలు చేయకూడదని, మూడేళ్లలో 2700 కేసులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు డిజిపి సమాధానం ఇచ్చారు. సమావేశంలో కర్నూలు ఎస్పీ జి.కృష్ణకాంత్, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి 30 వరకు పాఠశాలలకు సెలవులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలకు నేటి నుండి నాలుగు రోజులు 30 వ తేదీ వరకు పాఠశాలకు సెలవులు ప్రకటించిన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె. సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, నంద్యాల ఉత్తర్వుల మేరకుజిల్లా లో 27 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు .తిరిగి సోమవారం పాఠశాల లు యధావిధిగా నిర్వహించుకోవాలన్నారు.27 వ తేదీన ప్రకటించిన సెలవుదినముకు బదులుగా ఆగస్టు రెండవ శనివారం పాఠశాల నిర్వహించాలని అన్ని యాజమాన్య పాఠశాలకు ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.పైన తెలిపిన సెలవు దినములో పాఠశాలలు నిర్వహిచిన యడల వారి పై కఠిన చర్యలు తీసుకోనబడునని డి ఈ ఓ హెచ్చరించారు. నాడు నేడు. సంభందించిన సిమెంటు, ఇతర వస్తువులు వర్షమునకు తడవకుండా గదిలో భద్రపరచవలెనని మండల విద్యాశాఖధికారులు, ప్రధానోపాధ్యాయులకు డి ఈ ఓ సూచించారు.

బడి ఈడు పిల్లల నమోదు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక విద్యలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో)తక్షణమే 100 శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సామూన్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్ నుండి బడి ఈడు పిల్లల స్థూల నమోదు నిష్పత్తిపై మండల విద్యాశాఖ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని వాలంటీరీ ద్వారా 5 నుండి 18 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) తక్షణమే పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయ పరిధిలో తక్కువ జనాభా ఉన్నప్పటికీ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ఎంఈఓలను కలెక్టర్ ప్రశ్నించారు. వాలంటీర్ ద్వారా ప్రతి ఒక్కరిని గ్రీన్ సర్వే చేయించి నమోదు చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ చేయలేని పక్షంలో అందుకు గల సహేతుక కారణాలు వివరించాలని కలెక్టర్ తెలిపారు. పూర్తయిన సర్వేను సంబంధిత కళాశాలలు, పాఠశాలల విద్యాధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చైల్డ్ ఇన్ఫోలో అప్డేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఈఓ, ఆర్ఐఓ, మండల స్పెషల్ ఆఫీసర్లను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. సంజామల మండలంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే నమోదు ప్రక్రియ అధ్వాన రీతిలో ఉన్నందున సంబంధిత ఎంఈఓ 2 ఈశ్వరయ్యను ఆర్జెడి కార్యాలయానికి సరెండర్ చేయాల్సిందిగా డిఇఓ సుధాకర్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు.

జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

గోస్పాడు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సామూన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో 5 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లల స్థూల నమోదు నిష్పత్తి (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను సంబంధిత వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్, వాలం టీర్లను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ఫిర్యాదులను సూచించిన రికార్డులలో నమోదు చేయాలన్నారు.

విచ్చలవిడిగా.. బెల్ట్ షాపులు

- ఏకంగా కల్లు దుకాణంలోనే అక్రమ మద్యం అమ్మకాలు
- మామూళ్ల మత్తులో అధికారులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్లలో అక్రమ మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా తెల్లవారు జాము నుండే ప్రారంభం అవుతున్నాయి. అర్ధరాత్రి వరకు కొనసా గుతున్నాయి. కల్లు దుకాణంలోనే ఇదేచ్ఛగా తెల్లవారుజాముననే బెల్టు షాపులో నిర్వహించడం జరుగుతున్న తీరును చూసినవారు ముక్కునవేలు వేసుకొని పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్న ఎక్సైంజ్ అధికారులకు అక్రమముద్యం విషయం తెలియదా వారి దృష్టికి వెళ్లలేదా అంటే పప్పులో కాలేసినట్టే. ఎందుకంటే ఆ కల్లు దుకాణం నిర్వహించే వారు గతంలో ప్రభుత్వ వైన్ షాప్లోనూ, కల్లు దుకాణాలు అనుమతులు పొందడంలో అందవేసిన చేయి కావడంతో ఎక్సైంజ్ అధికారులకు ఇతరులకు ఎలా గాళం వేయాలో వారికి బాగా తెలుసు. అందుకే కొందరికి నెల మామూలు మరికొందరికి తగిన రీతిలో ముడుపులు ఉంటే చెబుతూ నిర్వహిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అది ఎంతలా అంటే ఏదో బెల్ట్ షాపు అంటే గుట్టుమట్టుగా ద్విచక్ర వాహనాల్లో వెళ్తూ తెలిసిన వారికి ,కనపడి కనపడక మద్యం బాటిల్ అందించడం లేదా చాటుమాటున మూడో కంటికి కనబడకుండా మద్యం అందించడం అంటే పొరపాటు పడ్డట్టే. ఇదేచ్ఛగా కల్లు దుకాణంలోనే మద్యం బాటిళ్లు అమ్మకాలు చేస్తూ ,అక్కడే గ్లాసులు నీళ్ల బాటిల్ వినియోగిస్తూ ఎలాంటి అభ్యంతరం లేకుండా మద్యం సేవించే అవకాశం కల్పించడం జరుగుతోంది. ఈ సౌకర్యం ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం షాపుల్లో సైతం కనిపించదు సుమా, మరి మందు బాబులకు బెల్ట్ షాపులు ఇంత సౌకర్యం కల్పిస్తున్న అధికారులకు తెలియదంటే అది మన పొరపాటు కాదంటారా, అక్రమ మద్యం అమ్మకాలను అరికడుతున్నామన్న మాటలు ప్రకటనలకే పరిమితం కాదా, నిజమా అన్నది సంబంధిత అధికారులు చెప్పాల్సి ఉంది. ఇకనైనా అక్క మద్యం అమ్మకాలను అధికారులు అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూద్దాం అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తం : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా తుఫాన్ ప్రభావ నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు అధికారుల ందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాను రెడ్ అలెర్ట్ గా ప్రకటించిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వ్యవసాయ అధికారులు, ఆర్డీఓలు, తాశీల్దార్లు, ఎంపీడీఓలు, తదితర మండల గ్రామస్థాయి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి అధిక వర్షాల వల్ల ప్రజలు ప్రమాద బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వాగులు, వంకలు, నదులకు గండ్లు పడకుండా పరివాహక ప్రాంతాలలో పర్యటించి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరేవేసేందుకు సంబంధిత మండల తాసిల్దారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెం. 08514 - 294898 తుఫాన్ ప్రభావిత కారణంగా ఏదైనా సమాచారం కొరకు జిల్లా కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఏదేని సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నెం. 08514 - 294898 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు. కంట్రోల్ రూమ్ ఈనెల 26 నుండి 28వ తేదీ వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని పాలసాగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 29వ తేదీన ప్రపంచ పులుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.. జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు, రుద్రవరం అటవీ క్షేత్రాధికారి ఉత్తర్వుల మేరకు పులులు వాటి ప్రాముఖ్యత గురించి పోటీలు నిర్వహించడంతోపాటు పర్యావరణం కాపాడుటలో పులుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు నూతల సెక్షన్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నూతల సెక్షన్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రామకష్ణ, నాగేంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్:** ఈనెల 29న జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని బండి ఆత్మకూర్ రేంజర్ నాసిర్ ఝా కస్తూరిబా బాలికల పాఠశాల ఎస్ఓ దాక్షాయిని ఆధ్వర్యంలో పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు వెంకటసుబ్బయ్య, తేజ, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా భూసేకరణ చేయాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఆత్మకూరు

కల్వకుర్తి నుండి నంద్యాల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 167-కె నిర్మాణంలో భూములు కోల్పోతున్న గ్రామాల్లో రైతులతో గ్రామ సభలు జరిపి రైతులు అభిప్రాయం మేరకే న్యాయమైన నష్టపరిహారం చెల్లించి భూసేకరణ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, మండల కార్యదర్శి వీరన్న, గిరిజన సంఘం నాయకులు నరసింహ నాయక్, వాకిటి పేట కౌలు రైతుల అధ్యక్షులు ఆశ్రఫ్ అలీలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు వెంకటేశ్వర స్వామి గుడి ఫంక్షన్ హాల్ లో ఆర్డీవో తాసిల్దార్ రైతులతో జరిపిన విచారణ సమావేశంలో వారు ఆర్డిఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఒక వైపు తుఫానుల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్తుంటే మరోవైపు హైవే భూసేక కొరకు ఇలా సమావేశాలు నిర్వహించి దీనికి రైతులు స్వల్పంగా రావడం రైతులపై అధికారులకు ప్రజాప్రతిని ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ కంటే మూడు రెట్లు అదనంగా చెల్లించాలని రైతులతో సమావేశాలు జరిపి అభిప్రాయ సేకరణ జరిపిన తర్వాతనే భూసేకరణ జరపాలని చట్టం చెబుతుంటే ప్రభుత్వం అధికారులు ఆ చట్టాన్ని తుంగలో తొక్కి రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో భూసేకరణ జరుగుతున్న గ్రామాల్లో ఎకరం రూ.20 లక్షల పైన మార్కెట్ రేటు ఉంటే రిజిస్టర్ విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు బ్యాంక్ అకౌంట్లో సేకరించడం మాని రైతులతో మాట్లాడి ధర నిర్ణయించిన తర్వాతనే నష్టపరిహారం చెల్లించి భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు అనుభవంలో ఉన్న రైతులకు అసైన్మెంట్ భూములున్న రైతులకూ సమానమైన నష్టపరిహారం ఇవ్వాలని బావులు బోర్లు పండ్ల తోటలకు ఇళ్ల స్థలాలకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తాసిల్దార్కు వినతిపత్రం అందిస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ తదితరులు

పండ్ల తోటల సాగు లాభదాయకం

రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డిప్యూటీ కమిషనర్

పండ్ల తోటల పెంపకాన్ని పరిశీలించిన రాష్ట్ర రూరల్ డిప్యూటీ కమిషనర్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పండ్ల తోటల పెంపకం ఎంతో లాభదాయకమని రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డిప్యూటీ కమిషనర్ భవాని, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర రెడ్డి అన్నారు. బుధవారం వారు మండలంలోని మర్రి పల్లె గ్రామంలో పర్యటించి పండ్ల తోటల పెంపకాన్ని పరిశీలించారు. అందులో భాగంగా ఉద్యానవన పంటలు వేసిన రైతులతో చర్చించి సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సాంబశివరావు, ప్లాంటేషన్ మేనేజర్ నందకుమార్, ఏపీ ఓ గణేష్, నాగజ్యోతి, సూపర్వైజర్ రషీద్, సుబ్బయ్య, రైతు తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి:** మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో నీ ఉద్యానవన పంటలు జామ, సపోటా, సీతాఫలం, మామిడి తోటలను రాష్ట్ర ఆర్టికల్చర్ డిప్యూటీ కమిషనర్ భవాని పరిశీలించారు. మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో రైతులు సాగుచేసిన ఉద్యానవన తోటలలో మొక్కల ఎదుగుదల పంట విధానాన్ని పరిశీలించారు. జామ తోటలో వచ్చే పండుఈగ తెగులు నివారణను గురించి రైతులకు వివరించారు. అనంతరం జామ తోట రైతులు గత రెండు సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే వేతనాలు మాకు అందడం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లగా వేతనాలను వెంటనే చెల్లించేందుకు అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ప్రాజెక్టు అధికారి రామచంద్ర రెడ్డి, అడిషనల్ ప్రాజెక్టు అధికారి సాంబశివుడు, ఏపీవో నిర్మల ఉపాధి సిబ్బంది ఉన్నారు.

శిథిలావస్థ గదులలో విద్యార్థులను కూర్చోబెట్టొద్దు : డిఇఓ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గత నాలుగు రోజులుగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కార ణంగా పాత, శిథిలావస్థలో ఉన్న గదులలో విద్యార్థులను కూర్చోబెట్టడం, తరగతులను నిర్వహించడం, విద్యార్థులను అటువైపు వెళ్ళనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి కె. సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. గదుల నిర్మాణాల కోసం తీసిన గుంతల చుట్టు రెడ్ రిబ్బన్లు, కంచె వేసి ఉంచాలని, పాఠశాలలో గుంతలు ఉంటే పూర్తిగా పూడ్చి వేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. కాంపౌండ్ గోడల దగ్గరగా సైకిళ్ళు ఉంచడం, లేదా కాంపౌండ్ వాల్ దగ్గర విద్యార్థులు ఉండడం చేయరాదన్నారు. కరెంట్ వైర్లు తెగి ఉండుట, క్రిందకు వేలాడి ఉండ కూడదని స్విచ్ బోర్డుల దగ్గర పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో వర్షపు నీరు నిలిచి ఉండకూడదని, వేరే గ్రామాల నుంచి విద్యార్థులు వాగులు వంకలు దాటి పాఠశాలలకు రావలసి వస్తే తల్లిదండ్రుల తోడు ఉండాలని విద్యార్థులు వర్షంలో తడవకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు చెరువులు, వాటర్ ఫాల్స్, నీటి కుంటల వద్దకు వెళ్ళకుండ తగుజాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు కొలిమిగుండ్లకు సిపిఐ బృందం రాక

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలంలోని ప్రిజం సిమెంట్ ఫ్యాక్టరీ వారి భూములను పరిశీలనకు నంద్యాల జిల్లాలోని సిపిఐ, ఏఐటియుసి జిల్లా బృందం కొలిమిగుండ్లకు గురువారం వస్తున్నట్టు స్థానిక సిపిఐ కన్వీనర్ సూర్యనారాయణ, ఏఐటియుసి మండల కార్యదర్శి రామకృష్ణ బుధవారం తెలిపారు. రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య,రవి ,శీను తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులను అభినందించిన పిఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

గిరిజన సాంస్కృతిక పరిశోధన సంస్థ, ట్రైనింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన పెయింటింగ్స్/ఆర్ట్ పోటీల యందు శ్రీశైలం గురుకుల ప్రతిభా పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. మొదటి బహుమతిని గెలుపొందిన సందర్భంగా సుండిపెంట నందు డాక్టర్ బి. రవీంద్రారెడ్డి, ప్రాజెక్ట్ అధికారి బుధవారం ఐటిడిఎ కార్యాలయములో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, మున్ముందు జరగబోయే సాంస్కృతిక కార్యక్రమాలలో జరిగే పోటీలలో పాల్గొని మరెన్నో బహుమతులు సాధించాలని తెలిపారు. చదువుల్లోనూ మంచి మార్కులు సాధించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పి.మురళీధర్, సహాయ ప్రాజెక్ట్ అధికారి (జనరల్), కళాశాల ప్రిన్సిపల్ కిశోర్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు జయకృష్ణ, సిబ్బది నాగిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయినేజీ కాలువలు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్

పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం నాయకులు పి.పకీర్ సాహెబ్, సంపంగి వెంకటేశ్వర్లు, కాలనీవాసులు జేమ్స్ నాగేశ్వరావు, కమల్ సా, జ్ఞానమూర్తి, రంగస్వామి తదితరులతో కలిసి మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లా డుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ మారుతి నగర్ కాలనీలో వర్షాకా లంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు సక్రమంగా లేకపోవడం వల్ల ఇళ్లల్లోకి నీరు చేరుతుందని వీటి మూలంగా కాలనీ ప్రజలు ఇండ్ల మధ్యన వ్యక్తిగతంగా ఇల్లుల్లేకి నీరు రాకుండా రోడ్ల పైన సిమెంటుతో కట్టలు కట్టడం వల్ల ఇతరుల ఇల్లుల్లోకి నీరు ప్రవేశించి వ్యక్తిగత ఘర్షణలు తగాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలియజేశారు. కావున మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని మారుతి నగర్ కాలనీలో రోడ్లు కాలువలు ఏర్పాటు చేసి ప్రజలు తగాధపడకుండా చూడాలని వారు కోరారు.

వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

కూలిన మట్టిమిద్దె..

ప్రజాశక్తి - పాములపాడు

ఎడతెరిపి వర్షాలకు మండలంలోని మిట్ట కందాల గ్రామంలో మట్టి ఇళ్లు మిద్దె కూలింది. సయ్యద్ చాంద్ బాషా, సయ్యద్ మున్నా, సయ్యద్ బాష ముగ్గురి ఉమ్మడి కుటుంబంగా ఉన్న మట్టిమిదే కూలడంతో ఇంటిలోని సామాన్లన్నీ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

వ్యాక్సినేషన్ను డిహెచ్ఎంఒ తనిఖీ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పుసులూరు గ్రామ సచివాలయ పరిధిలో జరుగుచున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.


సచివాలయ ఆరోగ్య సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఆరోగ్య అధికారి

విత్తనం వేసుకోవడానికి అనువు

- ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంసి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని,కర్నూలు నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలో మోస్తారు నుండి ఒక మోస్తరు వర్షాలు పడనున్నాయని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంసి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గత రెండ్రోజుల నుండి వర్షాలు పడుతున్నాయని అందులో భాగంగా అత్యల్ప వర్షపాత పరిశోధన స్థానం పరిధిలోని జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాలు రాబోయే కాలంలో రైతులకు అనుకూలంగా ఉంటాయన్నారు. 28,29 తేదీలలో ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రైతాంగం రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం తగ్గిన వెంటనే సిఫారసు చేసిన పంటను రైతాంగం వేసుకున్నట్లయితే అనుకూలంగా ఉంటుందన్నారు. ఇంకా ఖరీఫ్ సీజన్ సమయం ఉందని ఖరీఫ్ అనువైన పంటలు వేసుకున్నట్లయితే రైతాంగం మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి రైతాంగం ఈ మూడు, నాలుగు రోజులు విత్తనం వేసుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని ఏడీ ఆర్ రైతులకు సూచించారు.

వైభవంగా స్వాతి వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పవిత్ర పుణ్యక్షేత్రం అహోబిలంలో నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా విశేష పూజలు వైభవంగా నిర్వహించారు.అందులో భాగంగా దిగువ అహోబిలంలో రంగ మంటపంలో అర్చకులు వేణుగోపాలన్ ఆధ్వర్యంలో సుదర్శన హోమం కార్యక్రమం నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణ నడుమ స్వామి మహా పూర్ణాహుతి గావించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. చాతుర్మాస్య దీక్ష సందర్భంగా అహోబిలంలో బస చేసిన పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి మాలోల నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపారు. **బనగానపల్లె :** పట్టణంలోని రవ్వలకొండ మీద వెలసిన చెంచులక్ష్మి సామెత పావన నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రవ్వలకొండ చెంచులక్ష్మి పావన నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పూజారి బాలిశెట్టి పావన నరసింహ మూర్తి ఆధ్వర్యంలో స్వాతి నక్షత్ర వేడుకలను నిర్వహించారు. భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన భక్తులకు కర్నూల్ లోక్ ఆదాలత్ జడ్జి ఎంవి హరినాథ్, సతీమణి సుజాతమ్మ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశాలు

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచర్ల మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా నర్విహించారు. బేతంచెర్ల ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో వెంగన్న, మండలం ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ గణేష్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాలతో పాటు అన్ని గ్రామాలకు రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారి అసంబేగ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలానికి ఒక 108 వాహనము సౌకర్యం కల్పించిందని, అందులో భాగంగా బేతంచెర్ల మండలానికి ఒకటి 108, రెండు 104 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా శిశు సంక్షేమ శాఖ అధికారులు సూపర్వైజర్ ఈశ్వరమ్మ, వెలుగు ఆఫీస్ అధికారి లింగమయ్య ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ నివేదికలను ప్రవేశ పెట్టారు. అంతకుముందు ఎంపిపి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల బు తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి,వైస్ ఎంపీపీ రంగస్వామి, ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రహమతుల్లా, సర్పంచులు గోరుమాను కొండ కోడి వెంకటేశ్వర్లు, బలపాలపల్లి చిన్న మద్దమ్మ, ముద్దవరం తిమ్మయ్య, రంగాపురం గుమ్మగాళ్ల రాజు, అంబాపురం శ్రీనివాస్ యాదవ్, శ్రీరాములు, మద్దయ్య, ఎస్తేరమ్మ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ మెంబర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : నందికొట్కూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో శాతన కోట సర్పంచ్ జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్లు,డ్రైనేజీ, పనులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం వచ్చినందున అంటూ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజశేఖర్ బాబు, ఎంపీడీవో శోభారాణి, వైస్ ఎంపిపి జ్యోతి, రవికుమార్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

వెలుగోడు : వెలుగోడు మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, ఎంపీడీవోలకు సర్పంచులపైనా చులకన అభిప్రాయమేమో అని వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వెలుగోడు ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ రమేష్ అధ్యక్షతన ఎంపీడీవో అమానుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షాకాల పరిస్థితులలో రోడ్డులపైన వర్షపు నీరు నిల్వ ఉండకుండా మురికి కాలువల శుభ్రత – తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలతో ఎంపీపీ రమేష్ చర్చించారు. ఆ సమయంలో వెలుగోడు సర్పంచి వేల్పుల జయపాల్ మాట్లాడుతూ సభ నిర్వహించినప్పటి నుండి గమనిస్తూనే ఉన్నాను. సర్పంచు ల ప్రమేయమే లేకుండా, సంప్రదించకుండానే సమస్యలపై నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకుంటున్నారని ఇక ఈ సర్వ సర్వసభ్య సమావేశంలో తమకు పిలవడం దేనికని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈఓఆర్డి వెంకటరెడ్డి మండల లోని విషయాలపై వివరణ చెబుతున్న సమయంలో ఎంపీటీసీ చాంద్ బాషా మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని, పరిష్కార మార్గాలు చేపట్టడంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు. అనంతరం ఆయా శాఖల పనితీరుపై అధికారులతో సంబంధిత సమస్యలు వాటి పరిష్కారం దిశగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

మాట్లాడుతున్న అధికారులు

ఈవోఆర్డి తో వాగ్వాదం చేస్తున్న ఎంపిటిసి చాంద్ బాషా

ఓపెన్ స్కూలులో ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ ద్వారా 2023– 24 విద్యా సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదలైందని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని డీఈఓ కె.సుధాకర్ రెడ్డి, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ పి. లక్ష్మి నారాయణలు బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్లో https://openschool.ap.gov.in నందు సబ్మిట్ చేసుకోవడానికి జులై 27 నుంచి ఆగష్టు 31వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. పదో తరగతిలో చేరేందుకు వచ్చే ఆగస్టు 31వ తేదీ నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని ఎలాంటి గరిష్ఠ వయోపరిమితి ఉండదన్నారు. చదవడం, రాయడం తెలిసి ఉండాలని వారు తెలిపారు. దరఖాస్తుతో పాటు టీసీ, రికార్డు షీటు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం అవసరం అన్నారు. ఇంటర్‌కు 10వ తరగతి మార్కుల జాబితా, టెన్త్ టీసీని దరఖాస్తుతో పాటు అందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, దివ్యాంగులు కుల ధ్రువీకరణ పత్రంతో పాటు దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలన్నారు. ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ పొందిన వారికి ఆదివారం, ప్రతి నెలా రెండో శనివారం, సెలవు దినాలలో ఆయా అధ్యయన కేంద్రాల్లో 30 కాంటాక్టు తరగతులు నిర్వహిస్తారని వారు వెల్లడించారు.

మృతి చెందిన అంకాలు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్పై వెంకట్ రెడ్డి

ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణం సామాజిక ఆరోగ్య కేంద్రములో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము వైద్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. వైద్యులు ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ప్రతి పోస్టును భర్తీ చేస్తోందన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. హాస్పిటల్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆమోదించారు. వైద్యులు వెంకటరమణ మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని కోరారు. మునిసిపల్ చైర్ పర్సన్ ఆసియా, కమిటీ సభ్యులు డాక్టర్ నాగన్న, ఎంపీడీవో మోహన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ విజయ్ చౌదరి, ఓబులేసు, ప్రసన్న లక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో శోభ ఘాట్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణం నుంచి హైవే పైకి వచ్చిన ఓ లారీని హైదరాబాద్ నుండి కడపకు వెళ్తున్న ఆల్విన్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆల్విన్ డ్రైవర్ పెద్ద అంకాలు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో డ్రైవర్ రమేష్‌కు గాయాలు అయ్యాయి. ఎస్ఐ వెంకటరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయాలైన రమేష్‌ను అలాగే మరి కొంతమందిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. **క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే :** రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు.

ఎఇ సత్యనారాయణ కూతురు ఆత్మహత్య

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో ఏపీసిడిసిఎల్‌లో ఏఈగా పనిచేస్తున్న ఎన్ సత్యనారాయణ కూతురు ఎన్ ధరణి (22) బుధవారం నాడు ఆత్మహత్య చేసుకుంది. బెంగళూరులో మైల్ స్టోన్ మెడికల్ కాలేజీ చదువుతున్న ధరణి మొదటి సంవత్సరంలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై రాత్రి ఒంటిగంట సమయంలో బాత్రూంలో టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

నీటిని వేడి చేసుకొని తాగాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శివ శంకరుడు

వర్షా కాలంలో వేడినీరును తాగాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్ శివ శంకరుడు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత గురించి ఎలా ఉండాలో వివరించారు. పాఠశాలలో డాక్టర్ శివశంకరుడు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్న, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సత్య ప్రకాశం, ఎమ్.ఎల్.హెచ్.పి పాల్గొన్నారు.

యుద్ధవీరుల త్యాగాలను మరవరాదు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలను ఎన్నటికీ మరువరాదని ఆపస్మ సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష అన్నారు. పట్టణంలోని ప్రజ్ఞ హైస్కూల్లో ఆళ్లగడ్డ ప్రైవేట్ పాఠశాలల సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష ఆధ్వర్యంలో 24వ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్గిల్‌లో వీరమరణం పొందిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమీర్ బాష మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరవరాద న్నారు. ప్రధానోపాధ్యాయుడు బాష, చాంద్ బాషా, మద్దిలేటి, పిఈటి రాజు, స్వప్న, రాఘవి, గాయత్రి, భావన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కార్గిల్ వీరులకు పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఓట్ల నమోదుపై ఆల్ పార్టీ సమావేశం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండల కేంద్రమైన చాగలమర్రిలోని మండల ప్రజా పరిషత్ సమావేశపు గదిలో బుధవారం ఓట్ల నమోదుపై అన్ని రాజకీయ పార్టీల సమావేశంలో తాసిల్దార్ సుభద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం సభ్యులు గైర్హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీ తో పాటు ఇతర ప్రాంతీయ పార్టీల సభ్యులు సమావేశానికి హాజరై ఓట్ల నమోదు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మండల అధ్యక్షులు వీరభద్రుడు, టిడిపి నుంచి ముల్లా అజీముద్దీన్, ముల్లా గఫర్, మౌలాలి హనీఫ్ జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబ్ బాషా (పాపాజీ) జనసేన పార్టీ నుంచి హాజరయ్యారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - బేతంచెర్ల

అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ప్రధాన కార్యదర్శి ఎస్ నూరుల్లా ఖాద్రికి ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. నూరుల్లా ఖాద్రి వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతనికి ఎడమ కాలు ఎడమ చేయి పడిపోయి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు బేతంచెర్లలో నూరుల్లా ఖాద్రి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించారు. ఈ మధ్యకాలంలోనే నూరుల్లా భార్య చనిపోయారు. ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. అతడు మంచానికే పరిమితమయ్యాడు. బేతంచెర్ల మండల ఆటో యూనియన్ కార్యకర్తలు అందరూ కలిసి అతనికి ఆర్థిక సహాయం క్రింద 21500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సిఐటియు జిల్లా నాయకులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఏ. మదిలేటి స్వామి మాట్లాడుతూ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వైబి వెంకటేశ్వర్లు, వై ఎల్లయ్య,ఆటో యూనియన్ అధ్యక్షుడు మద్దిలేటి స్వామి కమిటి సభ్యులు రామాంజనేయులు ,పుల్లయ్య, భాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్నసరిగెత్తు వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలో చిన్న సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి మండలంలో వివిధ గ్రామాలలో పట్టణంలో చిన్న సరిహద్దు వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్ ల త్యాగనిరతికి స్మృతి చిహ్నంగా నిర్వహించే మొహర్రం వేడుకల్లో భాగంగా పట్టణంలో చిన్న సరిగేత్తు వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని తెలుగుపేట,పాత పోలీస్ స్టేషన్ వద్ద చిన్న సరి వేడుకలను నిర్వహించారు. సరిగెత్తు వేడుకలను చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి తిలకించారు. **గడివేములలో..** మండలంలో గడివేముల, పెసర వాయి, కరిమద్దల గ్రామాలలో మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి. గడివేములలో బుధవారం చిన్న సరిగేసు వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రార్థనలు నిర్వహించారు.

నందికొట్కూరులో జగనన్న సురక్ష

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ప్యారడైజ్ ఫంక్షనల్ నందు 26,10 వార్డుల పరిధికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ కిషోర్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ధృవప్రతాలను అందజేశారు.

కౌన్సిలర్లు, వైసిపి నేతలు గైర్హాజరు

వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో జగనన్న సురక్ష కార్యక్రమాలలో కానీ ఈ కార్యక్రమం నేడు వైసీపీలో ఉన్న అంతర్గత విభేదాలను చెవి చూపడంలోవేదికగా నిలిచాయి. గత కొన్ని రోజుల నుంచి చైర్మన్ సారథ్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు పైకి విజయవంతంగా నిర్వహిస్తున్న అంతర్గతంగా కార్యకర్తలు వార్డు ఇన్చా ర్జులు, సచివాలయ కన్వీనర్లు కౌన్సిలర్లు తమకు ప్రాధాన్యత లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు కొంతమంది వైసిపి నాయకులు బాహటంగానే చర్చించుకోవడం పట్టణంలోనే చర్చనియాంసంగా మారింది. బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష ప్రోగ్రాంలో కౌన్సిలర్లు పాల్గొనకపోవడంతో పలు అనుమానాలకు, అంతర్గత విభేదాలకు బలం చేకూర్చాయి.

ధృపత్రాలను అందజేస్తున్న దృశ్యం

డాక్టర్ రాయుడు వైద్య సేవలు మరవలేనివి

డాక్టర్ ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు వైద్యాధికారిగా డాక్టర్ రాయుడు ప్రజలకు అందించిన వైద్య సేవలు మరవలేనివి అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రేమ రాజ్, విజ్జి మాదిగలు, వైసీపీ నాయకులు మార్కెట్ రాజు అన్నారు. బుధవారం పట్టణంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు పనిచేసిన వైద్యాధికారి డాక్టర్ రాయుడు బదిలీపై వెళ్లిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రేమ్ రాజు మాదిగ, విజ్జి మాదిగ, వైసీపీ నాయకులు మార్కెట్ రాజు లు మాట్లాడారు. అనంతరం డాక్టర్ రాయుడిని ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్, వైసిపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మిడ్తూరు మండల నాయకులు రాజేష్, దిలీప్, తిరుపాల్ మాదిగ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులకు సన్మానం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండల కేంద్రమైన చాగలమర్రిలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్, సీడ్స్ మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వరుణ యాగంకు ఆళ్లగడ్డ నియోజకవర్గం వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రంగా నేతాజీ హాజరై హాజరు కావడంతో వారిని బుధవారంఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ వ్యవసాయ సంచాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది వర్షాలు మే నెల మాసంలో రావాల్సి ఉండగా సకాలంలో వర్షాలు పడక రైతులు పొలాలు సాగు చేయకుండా ఉన్నారు. చాగలమర్రి మండలం ఎరువుల దుకాణం పురుగుమందులు విత్తనాల అసోసియేషన్ సభ్యులు వరుణయాగం చేయడం వరుణయాగం చేయడం శుభ పరిమాణం అన్నారు. వర్షాలు కూడా స్పందించడం సంతోషదగ్గ విషయమని ఆయన అన్నారు. అనంతరం ఆయనతోపాటు వ్యవసాయ అధికారి రంగా నేతాజీని సన్మానించారు.

వ్యవసాయ అధికారులను సన్మానం చేస్తున్న దృశ్యం

ప్రధానోపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందిన బి రామకృష్ణను ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో కోవెలకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందిన రామకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా మాధవ స్వామి మాట్లాడు తూ రామకృష్ణ ప్రధానోపాధ్యాయునిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల బనగాన పల్లెకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్యాపిలి మండల ఇంచా ర్జి ఎంఈఓగా అదనపు బాధ్యతలు స్వీకరించడం హర్షణీయం అన్నారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు జె. వెంకట కృష్ణుడు, రాష్ట్ర కౌన్సిలర్ వి. సుబ్బరాయుడు, రామకృష్ణ, నాయకులు వి. కుమార్ బాబు, కె. రమేష్, ఎస్.చాంద్ బాషా, పోలియ నాయక్, కె.గోవింద నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ ఉపాధ్యయ సంఘం నాయకులు

సంతోష్ నాయక్ హత్యకేసును సిబిఐకి అప్పగించాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు

శ్రీశైలంలో సుగాలి సంతోష్ నాయక్ హత్య జరిగి నాలుగునెలలు గడిచినా కేసులో ఎటువంటి పురోగతి లేదని,సంతోష్ నాయక్ హత్యకేసును సిబిఐకి అప్పగించాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నాడు ఆత్మకూరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ సంతోష్ నాయక్‌ను అతి కిరాతకంగా కొట్టి,చంపి ఒక చెట్టుకు ఉరి వేయడం జరిగిందని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని,నేరస్తుల వెనుక అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులు ఉన్నందునే పోలీసులు నిందుతులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేసును సిబిఐకి అప్పగించి,త్వరగా చేధించి దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించి, సంతోష్ నాయక్ కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

వర్షాల కోసం వరుణ యాగం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండల కేంద్ర ప్రాంతంలోని బుగ్గ మల్లేశ్వర దేవాలయం నందు చాగలమరి మండలం ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వేదపండితులు కిషోర్ శర్మ, ఫణి శర్మ, యజ్ఞ శర్మ వర్షాలు పుష్కలంగా కురువాలని వరుణ యాగం నిర్వహి ంచారు.

మాట్లాడుతున్న ఎపిఒ

పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని రైతు సోదరులను పండ్లతోటల పెంపకం కోసం ప్రోత్సహించాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఎపిఒ వసుధ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పైన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది పండ్లతోటల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్, 90 రోజుల హౌసింగ్ పని దినాలు, ఆధార్ సీడింగ్, తదితర అంశాలపైన చర్చించి ఉపాధి హామీ సిబ్బం కి సూచనలు చేశారు. వరదరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూక్ష్మ నీటి సాగు విధానంతో మంచి ఫలితాలు

- జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి

ప్రజాశక్తి డోన్

సూక్ష్మ నీటి సాగు విధానంలో తక్కువ నీటితో మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం కొత్తపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతు భరోసా కేంద్రం సిబ్బందికి బిందు తుంపర సేద్యం పథకంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోరు సదుపాయం ఉన్న రైతులకి మైక్రో ఇరిగేషన్ వైపు అడుగులు వేసేలా సూక్ష్మ నీటి సాగు విధానాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై బిందు, తుంపర్ల పరికరాలు అందిస్తుందన్నారు. బోరు ఉండి బిందు (డ్రిప్) సేద్యం చేసే ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకి 90 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రాయతీని సద్వినియోగం చేసుకోవాలని, తదితర అంశాలపై రైతులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కళ్యాణి,డోన్, ప్యాపిలి రైతు భరోసా కేంద్రం సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి సత్యనారాయణ

రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి : ఎడి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ తెలిపారు. బుధవారం మండలంలోని దుద్యాల గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని వారు తనిఖీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ చందమాల శోభ లత అధ్యక్షతన గ్రామ వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రైతులందరూ తొందరపడి పంటలను చెడగొట్టరాదు అన్నారు. వ్యవసాయ అధికారుల సలహాల మేరకు పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులను పూర్తి అయ్యేలాగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పార్థసారథి, రైతు భరోసా కేంద్రం సహాయకులు శేషు, గ్రామ వాలంటీర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడి

మొహర్రం వేడుకల్లో బైరెడ్డి మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని వనుములపాడు గ్రామంలో వెలసిన తిక్క స్వామి పీర్ల కు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తండ్రి డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే గ్రామంలో ఉన్న దర్గాలో ప్రార్థనలు చేశారు. బుధవారం రాత్రి చిన్న సర్కేస్ నిర్వహణ సందర్భంగా పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, నందికొట్కూర్ మార్కెట్ మాజీ చైర్మన్ శివరామకృష్ణ, మధుసూదన్ రెడ్డి, నాగసేనారెడ్డి, శ్రీను రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు:** ఉప్పలదడియా గ్రామంలో మొహర్రం వేడుకల్లో డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెటపిటిలు పర్వతనేని యుగందర్‌రెడ్డి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మొమిన్ మన్సుర్, మాజీ మార్కెట్ యార్ చైర్మన్ తువ్వ శివరామకృష్ణా రెడ్డి,శివనాగిరెడ్డి, మదుసూదన్ రెడ్డి,యల్లారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు నంద్యాల జిల్లా యువజన విభాగం రీజినల్ కో ఆరినేటర్ మండ్లెం మదుసూదన్ రెడ్డి,తిమ్మాపురం సర్పంచ్ స్వామిరెడ్డి,ఓంకార్ రెడ్డి,శంకర్‌రెడ్డి, విశ్వం రెడ్డి, రామకృష్ణ,హరిరెడ్డి,లింగారెడ్డి,గోపాల్ రెడ్డి,నాగిరెడ్డి,నారాయణ రెడ్డి,ఉస్మాన్ బేగ్‌వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రైటప్. దర్గా లో ప్రార్థనలు చేస్తున్న మల్లికార్జున రెడ్డి

30న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని మంగ పల్లి గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ దస్తగిరి రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్లు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసినటు తెలిపారు. సంజామల, ఉయ్యాలవాడ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.